మహిళ లంటే గౌరవం లేదా?

- ఎమ్మెల్యేలను అవమానించడం సిగ్గుచేటు
- సీఎం రేవంత్ వెంటనే క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు

మహబూబ్‌నగర్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 1: సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన మాటలను ఉపసంహరించుకొని ఇద్దరు మహిళా ఎమ్మెల్యేలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు,మహిళలు పెద్ద ఎత్తున్న ధర్నా చేశారు. కౌన్సిలర్ వనజా, సంధ్య, మాజీ కౌన్సిలర్ జ్యోతి మాట్లాడారు. ఆడబిడ్డను అవమానించి కన్నీళ్లు పెట్టించడమేంటని మున్సిపల్ మాజీ చైర్మన్ కేసీ నర్సిహులు,ముడా మాజీ చైర్మన్ గంజీ వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేశ్, పట్టణ అధ్యక్షుడు శివరాజ్, నవకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, చక్రధర్,వినోద్,సుధాకర్ పాల్గొన్నారు.

పేటలో నిరసన..

నారాయణపేట, ఆగస్టు 1: సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గురులింగప్ప, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ కన్నాజగదీశ్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, సరేందర్, రఘు, హన్మంతు, వెంకట్రాములు, మల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎం క్షమాపణ చెప్పాలి

దేవరకద్ర, ఆగస్టు 1 : అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని దూషించిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కలు వెంటనే క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సీఎం, డిప్యూటీ సీఎం తీరును నిరసిస్తూ పాతబస్టాండ్ వద్ద రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులు, చల్మారెడ్డి, యుగేందర్‌రెడ్డి, షరీఫ్, గౌస్, ఆంజనేయులు ఉన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, ఆగస్టు 1 : జడ్చర్లలోని సిగ్నల్‌గడ్డ వద్ద గల రైల్వే బ్రిడ్జి పైన ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు వచ్చి బీఆర్ఎస్ నాయకులను రోడ్డుపై నుంచి పక్కకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్‌యాదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు రవీందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, ఉమాశంకర్‌గౌడ్, సారిక, లత, చైతన్య, శ్రీశైలమ్మ, రఘురాంగౌడ్, సతీష్, దేవా, నాయకులు నాగిరెడ్డి, రాంమోహన్, ఇంతియాజ్‌ఖాన్, విజయ్, శ్రీనివాస్‌యాదవ్, కొండల్, గిరి, కరాటేశ్రీను, పర్మటయ్య, మురళి, శంకర్‌నాయక్, నర్సిములు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

దేశాయిపల్లి ఎక్స్ రోడ్డులో నిరసన..

మహ్మాదాబాద్, ఆగస్టు 1: మండలంలోని దేశాయిపల్లి ఎక్స్ రోడ్డులో గురువారం ఉమ్మడి మండల బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు వెంకట్‌రాంరెడ్డి, రాఘవేందర్, నీలేశ్ నాయక్, కిరణ్‌కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు భిక్షపతి, గోపాల్‌రెడ్డి, తిర్మల్‌రెడ్డి, రాం చంద్రారెడ్డి, శ్రీహరి, శ్రీను, హన్మంతుగౌడ్, రామకృష్ణ, అం జిలయ్య, నాయకులు పాల్గొన్నారు.

మరికల్‌లో రాస్తారోకో..

మరికల్, ఆగస్టు 1: మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లంబాడి తిరుపతయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాసులు, జగదీశ్, రామస్వామి, నారాయణ, మతీన్, ప్రకాశ్, హుస్సేన్, ఆంజనేయులు, శ్రీనివాసులు, నర్సింహులు ఉన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, ఆగస్టు 1: రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. వెంటనే ఎమ్మెల్యే సబితమ్మకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధీర్‌కుమార్ రావు, సునీల్ రెడ్డి, టైలర్ శ్రీనివాస్ గౌడట్, మల్లేశ్ గౌడ్, వెంకట్‌రాములు, శివారెడ్డి, శాంతకుమార్, ఇర్ఫాన్, వీరేశ్‌గౌడ్, వంశీగౌడ్, నాసర్ పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, ఆగస్టు 1: మండల కేంద్రంలో గురువారం కల్వకుర్తి-జడ్చర్ల రోడ్డుపై బీఆర్ఎస్ నాయకులు సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు సుధాబాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్, నాయకులు బాలు, శ్రీనివాస్‌గౌడ్, బద్రయ్య, గంజిశేఖర్, జగన్‌గౌడ్, శ్రీనివాసులు, బుచ్చయ్య, భాస్కర్, నవీనాచారి, బంగారు, భీంరాజు, గోపాల్, వరుణ్‌రాజు, సురేశ్, రామకృష్ణ, తిరుపతి, ఆచారి, సుకుమార్, రమేశ్ ఉన్నారు.

పేటలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరకద్రలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మహ్మదాబాద్ : దేశాయిపల్లి ఎక్స్‌రోడ్డులో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మక్తల్‌లో..

మక్తల్, ఆగస్టు 1: మహిళా ఎమ్మెల్యేలను అగౌరవపరిచిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే పదవికి రాజీనామా చేయాలని, కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని మక్తల్ బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

మరికల్‌లో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధన్వాడ: సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

మిడ్జిల్ : నిరసన తెలుపుతున్న నాయకులు

మక్తల్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మెరుగైన వైద్యం అందించాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

పేరూర్ దవాఖాన సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

దేవరకద్ర రూరల్ (కొకుంట్ల), ఆగస్టు 1 : రోగులకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం కొకుంట్ల మండలంలో ఆమె పర్యటించారు. తాసీల్దార్ కార్యాలయంలో ధరణికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఎల్ల న్న, వైద్యాధికారి రాధిక, కార్యదర్శి లు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి..

మూసాపేట(అడ్డాకుల), ఆగస్టు 1 : వంతెన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. అడ్డాకుల మండలంలోని వర్నె వాగుపై నిర్మిస్తున్న వంతెన పనులను గురువారం కలెక్టర్ పరిశీలించారు. వంతెన నిర్మాణంలో ఎంత మేరకు పనులు పూర్తయ్యాయిన, ఎప్పటిలోగా పనులు పూర్తి చేస్తారనే విషయాలపై ఆరా తీశారు.

'స్వచ్ఛదనం- పచ్చదనం' విజయవంతం చేయాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 1: ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు 'స్వచ్ఛద నం- పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. గురువారం ఆమె హైదరాబాద్ నుంచి కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

'స్వచ్ఛదనం- పచ్చదనం' విజయవంతం చేయాలి

కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, ఆగస్టు 1: జిల్లాలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో నమోదైన డెంగీ కేసుల వివరాలు తెలుసుకొని, నివారణ మార్గాలపై సలహాలు, సూచనలు చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి

నారాయణపేట టౌన్, ఆగస్టు 1: విద్యాబోధనలో ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా ముందుకు పోవాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. గురువారం పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో న్యాస్ 2024 ఓరియెంటేషన్ కార్యక్రమానికి హాజరై పరిశీలించారు. 3, 6, 9 తరగతులకు జిల్లా రిసోర్స్ పర్సన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ప్రశ్నపత్రాల తయారీ విద్యాబోధన తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.

రైతులు ఆందోళన చెందొద్దు

మూసాపేట, ఆగస్టు 1 : రుణమాఫీపై రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఏపీజీవీబీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రుణమాఫీపై బ్యాంక్ అధికారులతో చర్చించారు. అనంతరం బ్యాంక్‌కు వచ్చిన రైతులతో మాట్లాడారు. అర్హత ఉండి రుణమాఫీ కానీ రైతులు మండల వ్యవసాయాధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 66,134 మంది రైతులకు రూ.459 కోట్లు రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు.

మొక్కలు సంరక్షించాలి

దేవరకద్ర, ఆగస్టు 1 : నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని దేవరకద్ర సహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం డీసీసీబీ ఆవరణంలో మొక్కలు నాటారు.

లక్ష్మారెడ్డి సహకారంతో సౌండ్ సిస్టం అందజేత

జడ్చర్ల, ఆగస్టు 1: బాదేపల్లి రంగనాయక స్వామి దేవాలయానికి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సహకారంతో సౌండ్ సిస్టంను గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆలయ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాల్వ రాంరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో మురళి, నరసింహా, శ్రీకాంత్, శశికిరణ్, శ్రీనివాస్ యాదవ్, అంజిబాబు, విక్కి, శివ, నరేశ్, సంతూచారి, భరత్, శ్రీనువాసులు, రాఘవేందర్ పాల్గొన్నారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

నవాబ్‌పేట, ఆగస్టు 1 : మండల కేంద్రానికి చెందిన జోగు బుచ్చయ్య(45) పాముకాటుకు గురై మృతి చెందాడు. తన వ్యవసాయ పొలంలో పనులు చేసుకుంటుండగా పాము కరిచింది. చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర, ఆగస్టు 1 : మండల కేంద్రంలోని ఆంబేద్కర్ కాలనీకి చెందిన గోపి రఘుకుమారుడు విక్రమ్ అనారోగ్యంతో జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. గురువారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దవాఖానకు వెళ్లి పరామర్శించారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆల వెంట మాజీ సర్పంచ్ హన్మంత్ తదితరులు ఉన్నారు.

దేవరకద్ర రూరల్ (చిన్నచింతకుంట), ఆగస్టు 1 : చిన్నచింతకుంట మండలం చిన్న వడ్డెమాన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సాయులు బావ నీలన్న అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు.

చెరువులో మునిగి వ్యక్తి మృతి

బాలానగర్, ఆగస్టు 1: దొండ్లపల్లికి చెందిన వానరాసి కృష్ణయ్య(60) జూలై 30న సాయం త్రం 5:30గంటల ప్రాంతంలో గ్రామ శివారులోని చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు నీట మునిగి మృ తిచెందాడు. గురువారం ఉదయం గ్రామానికి చెందిన కొందరు మేకలు కాసేవాళ్లు చెరువు దగ్గర పరిశీలించగా కృష్ణయ్య మృతదేహం కనిపించింది. మృతుడి సోదరుడు యాదయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రాథమిక దర్యాప్తు అనంతరం మృతదేహాన్ని శవపరీక్ష కోసం జడ్చర్ల దవాఖానకు తరలించినట్లు ఎస్సై కె.రవి తెలిపారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

భూత్పూర్, ఆగస్టు 1 : అమిస్తాపూర్‌కు చెందిన కటిక శంకర్‌జీ(62) కుటుంబంతో కలిసి డబుల్‌బెడ్రూంలో నివాసం ఉండేవాడు. బోనాల పండుగ కోసం గత నెల 24వ తేదీన మహబూబ్‌నగర్‌లోని నివాసముంటున్న తమ కూతురు వద్దకు భార్య కమలాబాయి, కుమారుడు మహేశ్ వెళ్లారు. తిరిగి వచ్చి చూడగా కుళ్లిన శవం కనిపించింది ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పు చారిత్రాత్మకం

- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఓ చారిత్రాత్మకమైనదని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ గురువారం ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు. దేశ అత్యున్నత న్యాయస్థాన ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అమర్‌నాథ్ యాత్ర పూర్తి చేసుకున్న బీజేపీ నాయకులు

అమర్‌నాథ్ వద్ద పేట బీజేపీ నాయకులు

నారాయణపేట, ఆగస్టు 1: నారాయణపేటకు చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ, రతంగపాండురెడ్డి, గోపాల్‌యాదవ్, ప్రభాకర్, సోనెంబర్ నాగూరావు అమర్‌నాథ్ యాత్రను పూర్తి చేసుకొని క్షేమంగా పేటకు తిరిగివచ్చారు. నాలుగు రోజుల క్రితం అమర్‌నాథ్ యాత్రకు భక్త బృందం హైదరాబాద్ నుంచి శ్రీనగర్ మీదుగా అమర్‌నాథ్ క్షేత్రానికి చేరుకొని అమర్‌నాథుడిని దర్శనం చేసుకొని, గురువారం తిరిగి పేటకు చేరారు.

భవన సముదాయాన్ని పరిశీలించిన జిల్లా జడ్జి

మక్తల్, ఆగస్టు 1: మక్తల్ మున్సిపాలిటీలో కోర్టు ఏర్పాటు కోసం భవన సముదాయాన్ని గురువారం నారాయణపేట జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ మక్తల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మహిళా సమాఖ్య భవనాలను పరిశీలించారు.

గంగాపూర్‌లో అదనపు కలెక్టర్ పర్యటన

జడ్చర్ల, ఆగస్టు 1: మండలంలోని గంగాపూర్‌లో గురువారం అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ పర్యటించారు. అమ్మ ఆదర్శపాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రం, పీహెచ్‌సీ, వనమహోత్సవం కార్యక్రమాలను తనిఖీ చేశారు. పాఠశాలలో చేపట్టిన పనుల్లో జాప్యంపై కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం పీహెచ్‌సీని పరిశీలించారు. మొక్కలు నాటడంపై ఆరా తీశారు. గొల్లత్తగుడిని పరిశీలించారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

మక్తల్, ఆగస్టు 1: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకులు కిరణ్, మక్తల్ కార్యదర్శి భగవంతు అన్నారు. గురువారం మక్తల్ తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

ధన్వాడలో..

ధన్వాడ, ఆగస్టు 1: ధన్వాడలో నిర్వహించిన కార్యక్రమంలో తాసీల్దార్ సింధుజాకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సలీం, రాము, కృష్ణయ్య, రాజు, రాములు, కతలప్ప, ఆంజనేయులు, రామునాయక్, శ్రీను పాల్గొన్నారు.

పాఠశాల పనులు వేగవంతం చేయాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 1 : అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగంగా పూర్తి చేయాలని డీఈవో రవీందర్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ లైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం

మహబూబ్‌నగర్‌లోని అంబేద్కర్ కూడలిలో నినాదాలు చేస్తున్న ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని, ఈ ఘనత ఎమ్మార్పీఎస్ నాయకులకే దక్కుతుందని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బాబుజగ్జీవన్‌రాం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి, కేక్ కట్‌చేసి సంబురాలు చేశారు. అలాగే మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సంబురాలు నిర్వహించారు. యాదన్న, సురేశ్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 1 : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. అంబేద్కర్ కూడలి నుంచి బాబుజగ్జీవన్‌రాం విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. అలాగే పాలమూరు వర్సిటీ ఎదుట సంబురాలు సంబురాలు నిర్వహించారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, ఆగస్టు 1 : సుప్రీంకోర్టు నిర్ణయం చారిత్రాత్మకమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొబ్బలి ఆంజనేయులు అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోరాటానికి ఫలితం లభించిందన్నారు.

బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో

నారాయణపేట, ఆగస్టు 1: పేటలో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, ఆగస్టు 1: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, ఆగస్టు 1: మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, ఆగస్టు 1: జడ్చర్లలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

మరికల్‌లో..

మరికల్, ఆగస్టు 1: మరికల్‌లో ప్రధాని మోదీ, మందికృష్ణమాదిగ చిత్రపటాలకు బీజేపీ, దళిత సంఘాలు, వికలాంగుల పోరాట సమితి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

హన్వాడ, ఆగస్టు 1: బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటానని, ఎవరూ అధైర్యపడవద్దని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం అర్ధరాత్రి మండలంలోని చిన్నదర్‌పల్లి సమీపంలో రోడ్డు ప్రమాదంలో పెద్దదర్‌పల్లికి చెందిన నరేశ్‌గౌడ్ మృతి చెందాడు. విషయం తెలియడంతో గురువారం మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేరుకొని నరేశ్‌గౌడ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, మాజీ ఎంపీపీ బాలరాజు, మాజీ సర్పంచు వెంకన్న, నాయకులు లక్ష్మయ్య, బసిరెడ్డి, ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పీజీ పరీక్షల తేదీలు పొడిగించాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 1 : పాలమూరు యూనివర్సిటీ పరిధిలో పీజీ పరీక్ష తేదీలు పొడిగించాలని పీయూ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షలు ఈనెల 5వ తేదీ వరకు ఉండటంతో పీజీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు కనీసం వారం గడువు కూడా లేదన్నారు. ఈనెల 19న రాఖీ పండుగ, 21న ఆర్ట్స్ స్టూడెంట్స్‌కు నెట్ ఎగ్జామ్స్ ఉన్నాయన్నారు. పీజీ పరీక్షలు 9నుంచి 21వ తేదీ వరకు ఉండటంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పేలా లేవన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని పీజీ పరీక్షల నిర్వహణ తేదీల్లో మార్పులతో షెడ్యూల్ చేయాలని పేర్కొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

బాలింతలకు బేబీ కిట్ అందజేస్తున్న సూపరింటెండెంట్ సందీప్ కుమార్‌సింగ్

మహబూబ్‌నగర్, ఆగస్టు 1: పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు తప్పకుండా ఇవ్వాలని మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ సందీప్ కుమార్ సింగ్ సూచించారు. గురువారం దవాఖానలోని మాతా, శిశు విభాగం భవనంలో గైనిక్ హెచ్‌వోడీ సంగీత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లల సంరక్షణ కోసం బేబీ కిట్‌లు అందజేశారు.

తల్లిపాలు శ్రేష్ఠమైనవి..

నారాయణపేట టౌన్, ఆగస్టు 1: తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవని డీఎంహెచ్‌వో డా.సౌభాగ్యలక్ష్మి అన్నారు. గురువారం పట్టణంలోని జనరల్ ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పీపీ యూనిట్ వైద్యాధికారి డా.బాలాజీరావు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌లో..

మక్తల్, ఆగస్టు 1: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని, తల్లిపాలు బిడ్డకు పట్టించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మెంటర్ రేణుక అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం మక్తల్ ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 8వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాలలో రోగ నిరోధక శక్తి

ఊట్కూర్, ఆగస్టు 1: తల్లిపాలలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందని పీహెచ్‌సీ వైద్యురాలు భవాని, ఎంపీహెచ్‌ఈవో విజయకుమార్ అన్నారు. గురువారం స్థానిక 7, 9 అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు అవగాహన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

మూసాపేట(అడ్డాకుల), ఆగస్టు 1 : గద్వాల జిల్లా అనంతపురం గ్రామానికి చెందిన వీరేశ్, రుక్మత్ దౌలత్ సాహెబ్ బైక్‌పై గురువారం హైదరాబాద్ నుంచి గద్వాలకు వెళ్తున్నారు. మార్గ మధ్యలో అడ్డాకుల మండలంలోని పొన్నకల్ వైపు నుంచి వస్తున్న డీసీఎం బైక్‌ను ఢీకొట్టడంతో ఇద్దరికి